

చిట్టీల పేరుతో కోట్ల దందా.. సామాన్యుల కష్టార్జితానికి రక్షణ ఏదీ

జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

WANTED

సమాజంలో ప్రజాధారణ పొందుతున్నజన సంఘర్షణ దిన పత్రికలో పని చేయుటకు మండల. జిల్లా స్థాయిలో రిపోర్టర్స్ కావలెను.అనుభవం కలవారికి ప్రాధాన్యత కలదు, కొత్తవారికి అవకాశం కలదు

నిజామాబాద్ | మంగళవారం 3 - 11 - 2026 | సంపుటి : 03 | సంచిక : 270 | పేజీలు : 8 | వెల రూ. 8.00/- | ఎడిటర్ : రాచమల్లు మాధవి

Published From: Srikakulam, Parvathipuram Manyam,Vizianagaram,Visakhapatnam,Alluri Sitharama Raju,Anakapalli,Kakinada,East Godavari ,Konaseema,Eluru,West Godavari,NTR,Krishna,Guntur,Bapatla,Nellore,Prakasam,Kurnool,Nandyal,Sri Sathya Sai,YSR,Annamayya,Tirupati,Chittoor



అప్రమత్తంగా ఉండాలి

- బంగాళాఖాతంలో మురసు తుపాను
- ఈ రాత్రికి తీరం తాకుతుందని నివేదికలు
- పలు కోస్తా జిల్లాల్లో నేటిరాత్రి నుంచి భారీ వర్షాల హెచ్చరిక
- మరోసారి ఆర్టీజీఎస్ లో చంద్రబాబు సమీక్ష
- 45 వేల మంది సిబ్బందిని అప్రమత్తం చేసిన సీఎం
- బుడమేరు, ప్రకాశం బ్యారేజీకి భారీ వరద ప్రవాహం అంచనా
- ప్రాణ నష్టం నివారించడమే లక్ష్యమని అధికారులకు ఆదేశం



ఆంధ్రప్రదేశ్, జన సంఘర్షణ : 'అర్నబ్' తుపానుతో పోలిస్తే 'మురసు' తీవ్రత తక్కువే అయినా, అధికార యంత్రాంగం ఏమాత్రం అలసత్వం ప్రదర్శించవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, ఆస్తి నష్టాన్ని వీలైనంత మేర తగ్గించడంపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. 'మురసు' తుపాను సన్నద్ధతపై అమరావతిలోని రియల్ టైమ్ గవర్నెన్స్ కేంద్రం (ఆర్టీజీ) నుంచి ఆయన సోమవారం మరోసారి ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ టెలికాన్ఫరెన్సులో రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖలకు చెందిన దాదాపు 45 వేల మంది క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు. 'మురసు' తుపాను ప్రభావంతో



పులివెందుల పులి అన్నారు

ఓటేయకుండా వెళ్లారు: జగన్‌పై అచ్చెన్న విమర్శలు

పులివెందులలో ఓటు హక్కు వినియోగించుకోని జగన్

ఇది జగన్ రాజకీయ పిరికితనానికి నిదర్శనమన్న అచ్చెన్నాయుడు

ఓటమి భయంతోనే వైసీపీ హింసను ప్రేరేపిస్తోందని విమర్శ




ఆంధ్రప్రదేశ్, జన సంఘర్షణ : పులివెందుల పులి అని గొప్పలు చెప్పుకునే వైసీపీ అధినేత జగన్ తన సొంత నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకోకుండానే వెనుదిరిగారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. ఇది జగన్ రాజకీయ పిరికితనానికి నిదర్శనమని, ప్రజల తీర్పును ఎదుర్కొనే ధైర్యం లేకే ఎన్నికల ప్రక్రియను వివాదాస్పదం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పులివెందుల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలపై ఆయన స్పందించారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన వ్యక్తి, కనీసం తన ఓటు హక్కును కూడా వినియోగించుకోలేకపోవడం సిగ్గుచేటని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలను ఎదుర్కోవడం చేతకాక, హింసాత్మక వాతావరణం సృష్టించి లబ్ధి పొందాలని వైసీపీ చూస్తోందని ఆరోపించారు. మహిళలు, వృద్ధులు స్వేచ్ఛగా ఓటు వేయడానికి వస్తుంటే వైసీపీ శ్రేణులు రాళ్ల దాడులు, బెదిరింపులతో భయోత్పాతానికి

కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి

- తెలంగాణను కాంగ్రెస్ ఏటీఎంగా మార్చుకుందని ఆరోపణ
- 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తున్నారని వ్యాఖ్య
- ఆరు గ్యారెంటీలు అమలు కావడం లేదని విమర్శ
- ఈవీఎంలపై రాహుల్ గాంధీ వైఖరిని ప్రశ్నించిన షా
- తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా

జాతీయం, జన సంఘర్షణ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదని, రాష్ట్రాన్ని ఏటీఎంగా మార్చుకుని 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు. రేవంత్ రెడ్డి ద్వారా రాహుల్ గాంధీకి ఈ ట్యాక్స్ వెళుతోందని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అనేక రాష్ట్రాల్లో అధికారం



కోల్పోయిందని, ఆ పార్టీ వెంటిలేటర్‌పై ఉందని విమర్శించారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్‌ను కాపాడలేరని అన్నారు. తెలంగాణ నుంచి కూడా కాంగ్రెస్‌ను

రుమలలో భక్తుల కోసం టీటీడీ ముందస్తు చర్యలు

బంగాళాఖాతంలో 'మురసు' తుపాను

తిరుమలలో టీటీడీ ఉన్నతస్థాయి సమీక్ష

భక్తులకు అసౌకర్యం కలగకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని ఆదేశం

త్వరిత దర్శనం, అన్నప్రసాదానికి అంతరాయం లేకుండా చర్యలు

ఘాట్ రోడ్లలో భద్రత పెంపు, ప్రత్యేక అప్రమత్తతకు సూచన

అన్ని విభాగాల సమన్వయంతో పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం

ఆంధ్రప్రదేశ్, జన సంఘర్షణ : మురసు తుపాను ప్రభావంతో తిరుమలలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ

ఎన్నికల సంఘం అధికార పార్టీకి కొమ్ముకాయడం దారుణం

పులివెందులలో 70 బూత్‌లలో ఏజెంట్లను తరిమేశారని ఆరోపణ


4 బూత్‌లలో రీపోలింగ్ పెట్టడం కంటితుడుపు చర్య అని విమర్శ

ఎన్నికల అక్రమాలపై న్యాయపోరాటం చేస్తామని స్పష్టం



ఆంధ్రప్రదేశ్, జన సంఘర్షణ : రాష్ట్ర ఎన్నికల సంఘం ముఖ్యమంత్రి చంద్రబాబుకు తొత్తుగా మారిందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అక్రమాలే ఇందుకు నిదర్శనమని ఆయన 'ఎక్స్' వేదికగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన వ్యవస్థే అధికార పార్టీకి కొమ్ముకాయడం దారుణమని ఆయన మండిపడ్డారు. పులివెందులలో 80 పోలింగ్ బూత్‌లకు గాను 70 చోట్ల తమ పార్టీ

కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి



తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన బీజేపీ మహా పాదయాత్ర ముగింపు సభలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. 'లోకతంత్ర బచావో – అరాచకత హటావో' నినాదంతో తెలంగాణ బీజేపీ ఈ పాదయాత్రను నిర్వహించింది. బషీర్‌బాగ్‌లోని నిజాం కాలేజీ ఎదురుగా ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి ప్రారంభమైన యాత్ర అబిడ్స్ మీదుగా మోజంజాహీ మార్కెట్ వరకు సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగించారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్, ఇండియా కూటమి చేస్తున్న విమర్శలకు బీజేపీ ఇచ్చిన ప్రతివ్యూహంలో భాగంగా జరిగింది. ఈవీఎంలపై రాహుల్ గాంధీ చేస్తున్న విమర్శలపైనా అమిత్ షా స్పందించారు. ఈవీఎంల వల్లే ఎన్నికల్లో అక్రమాలు జరుగుతున్నాయన్నది కాంగ్రెస్ వాదన అయితే, తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచిందని ప్రశ్నించారు. కేరళం, హిమాచల్‌ప్రదేశ్‌లో ఆ పార్టీ విజయాలు ఎలా సాధ్యమయ్యాయని నిలదీశారు. ప్రధానిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్నారని, ఆయన పాలనపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవని అన్నారు. మోదీ ఇచ్చిన హామీలు అమలయ్యాయని పేర్కొంటూ, తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు మాత్రం అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం కోల్పోతోందని అమిత్ షా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీని కాపాడటం రాహుల్ గాంధీ వల్ల సాధ్యం కాదన్నారు. తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు సోమవారం మధ్యాహ్నం అమిత్ షా బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు సహా పలువురు పార్టీ నేతలు ఆయనకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి చార్మినార్ సమీపంలోని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావుతో పాటు ఎంపీ రఘునందన్‌రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఐటీసీ కాకతీయ హోటల్‌కు చేరుకున్న అమిత్ షా అక్కడ భోజన విరామం తీసుకున్నారు. పార్టీ ముఖ్య నేతలతో పాటు పలువురు ప్రముఖులతోనూ సమావేశమయ్యారు. అనంతరం ప్రారంభమైన పాదయాత్రలో కిషన్‌రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, రాంచందర్‌రావు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ పాదయాత్రకు 'లోకతంత్ర బచావో – అరాచకత హటావో' (ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం -- అరాచకవాదాన్ని అంతం చేద్దాం) అనే పేరు పెట్టింది. ఢిల్లీలో నిన్న కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు నిర్వహించిన 'ఓట్ చోరీ' వ్యతిరేక ర్యాలీకి ప్రతిగా, ఎస్ఐఆర్‌పై విపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని బీజేపీ నేతలు ప్రకటించారు. హైదరాబాద్ పాదయాత్రతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ ప్రణాళిక రూపొందించింది.

అప్రమత్తంగా ఉండాలి

సోమవారం రాత్రి నుంచి మంగళవారం వరకు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని సీఎం తెలిపారు. ముఖ్యంగా పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, బాపట్ల, గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. ఈ రోజు రాత్రి 12 గంటల నుంచి రేపు రాత్రి 12 గంటల వరకు కోస్తాంధ్రపై తుపాను ప్రభావం ఉంటుందని, రాష్ట్రంలోని 848 స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల పరిధిలో దీని ప్రభావం కనిపించవచ్చని అంచనా వేశారు. ప్రతి గంటకూ రియల్ టైమ్ లో తుపాను హెచ్చరికలను ప్రజలకు జారీ చేయాలని సూచించారు. తుపాను కారణంగా నాగార్జునసాగర్, పులిచింతల, బుడమేరు క్యాచ్‌మెంట్ ఏరియాలకు వరద ప్రవాహాలు వస్తాయని హెచ్చరించారు. ముఖ్యంగా బుడమేరుకు మంగళవారం నాటికి 30 వేల



క్యూసెక్కుల వరద వచ్చే అవకాశం ఉందని, దీనిపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని జలవనరుల శాఖను ఆదేశించారు. అదేవిధంగా, నవంబర్ 4వ తేదీ నాటికి కృష్ణా నదిపై ఉన్న ప్రకాశం బ్యారేజీకి 2.75 లక్షల క్యూసెక్కుల మేర వరద రావొచ్చని, ఆ తర్వాత తగ్గుముఖం పడుతుందని అంచనా వేశారు. గుండ్లకమ్మకు కూడా వరద ప్రవాహం ఉంటుందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. భారీ గాలులకు విద్యుత్ స్తంభాలు నేలకూలే అవకాశం ఉన్నందున, పునరుద్ధరణ పనుల కోసం 5 వేల మంది సిబ్బందిని సిద్ధం చేశామని సీఎం తెలిపారు. గుంటూరు, నెల్లూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, కృష్ణా, ప్రకాశం జిల్లాల్లో విద్యుత్ వ్యవస్థకు అంతరాయం కలగవచ్చని, సరఫరాలో సమస్య తలెత్తిన వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 14,760 చిన్న నీటిపారుదల చెరువులకు గండ్లు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఆక్వా, హార్టీకల్చర్ రంగాలపై ప్రభావం ఉంటుందని అప్రమత్తం చేశారు. గతంలో అర్నబ్ తుపాను సమయంలో ముందస్తు జాగ్రత్తలతో నష్టాన్ని చాలావరకు తగ్గించగలిగామని గుర్తుచేశారు. ఈసారి కూడా ప్రాణ నష్టం జరగకుండా, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గిస్తే ప్రజల్లో ప్రభుత్వ పట్ల భరోసా పెరుగుతుందని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు, తుపాను షెల్టర్లకు తరలించాలని, క్షేత్రస్థాయి సిబ్బంది చిన్నపాటి నిర్లక్ష్యం కూడా చూపరాదని, తుపాను తీరం దాటేంత వరకు పూర్తి సన్నద్ధంగా ఉండాలని గట్టిగా ఆదేశించారు.

రుమలలో భక్తుల కోసం టీటీడీ ముందస్తు చర్యలు




యంత్రాంగం పటిష్ఠమైన ముందస్తు చర్యలు చేపట్టింది. భక్తుల భద్రత, సౌకర్యమే ప్రథమ ప్రాధాన్యమని, దర్శనం నుంచి అన్నప్రసాదం వరకు ఎక్కడా లోటుపాట్లు రాకుండా చూడాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో

గల సుధర్మ సమావేశ మందిరంలో ఆయన వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, పలు కీలక సూచనలు జారీ చేశారు. వర్షాల కారణంగా భక్తులు ఇబ్బంది పడకుండా, సాధ్యమైనంత వరకు క్యూలైన్లు కాంప్లెక్స్‌ల లోపలే ఉండేలా చూడాలని, త్వరితగతిన దర్శనం కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. వర్షం వల్ల అన్నప్రసాద వితరణకు ఆటంకం కలగకుండా అవసరమైన చోట్ల టార్పాలిన్లు ఏర్పాటు చేసి, నిరంతరాయంగా భక్తులకు ఆహారం అందించాలని సూచించారు. వసతి గదులు, కంపార్ట్‌మెంట్లలో బస చేసిన భక్తులు సురక్షితంగా ఉండేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భారీ వర్షాల వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడే అవకాశం ఉన్నందున, విద్యుత్, ఇంజినీరింగ్ విభాగాల అధికారులు పూర్తి అప్రమత్తతతో ఉండాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఘాట్ రోడ్ల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని వెంకయ్య చౌదరి సూచించారు. వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడే లేదా చిన్న రాళ్లు జారిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ నిరంతరం పర్యవేక్షణ జరపాలని తెలిపారు. అప్, డౌన్ ఘాట్ రోడ్లలో భద్రతా చర్యలను మరింత పటిష్ఠం చేయాలన్నారు. వర్షం కారణంగా నడక మార్గాల్లో, ఆలయ పరిసరాల్లో భక్తులు జారిపడి గాయపడే అవకాశం ఉన్నందున, వైద్య బృందాలను సిద్ధంగా ఉంచాలని, వారికి తక్షణమే ప్రథమ చికిత్స అందించేలా చూడాలని చీఫ్ మెడికల్ ఆఫీసర్‌కు సూచించారు. భక్తుల యాత్ర సురక్షితంగా, సులభంగా సాగేలా చూసేందుకు అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో ఒక బృందంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకుని, క్షేమంగా తమ స్వస్థలాలకు తిరిగి వెళ్లేలా చూడటమే మనందరి బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. ఈ సమావేశంలో టీటీడీ చీఫ్ ఇంజినీర్ మనోహరం, ఎస్ఇ వేణుగోపాల్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కుసుమకుమారి, అన్నప్రసాదం డిప్యూటీ ఈవో రాజేంద్ర తదితర అధికారులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా క్షమాపణ చెప్పాల్సిందే

- సీజేపీ నిరసనలలో పాల్గొన్న ఇమ్రాన్ ఖాన్
- ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా నిబంధనలను ఉల్లంఘించవద్దన్న బాంబే హైకోర్టు
- భారతీయులైతే విదేశాల్లో మరుసటి ఫ్లైట్‌కే వెనక్కి పంపేవారన్న న్యాయస్థానం





జాతీయం : బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ ఖాన్‌పై బాంబే హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. గత నెలలో కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఓ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నందుకు అధికారులు తనకు జారీ చేసిన 'లీవ్ ఇండియా' నోటీసును సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. కేవలం అఫిడవిట్ దాఖలు చేస్తే సరిపోదని, షరతులు లేకుండా క్షమాపణ చెప్పాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా, "ఒకవేళ భారత పౌరులు విదేశాల్లో ఇలాంటి చర్యకు పాల్పడితే, మరుసటి ఫ్లైట్‌కే వారిని భారత్‌కు పంపించేవారు" అని కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. "ఇన్ని సంవత్సరాలుగా భారత్‌లో నివసిస్తున్న మీరు ఎప్పుడూ నిరసనల్లో పాల్గొనలేదు. ఇప్పుడు అకస్మాత్తుగా ఎందుకు పాల్గొన్నారు?" అని ఇమ్రాన్‌ను ప్రశ్నించింది. ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా (ఞజ×) నిబంధనలను ఉల్లంఘించవద్దని హెచ్చరించింది. ఫారినర్స్ రీజనల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ (ఖీ=ా) తరఫున సొలిసిటర్ జనరల్ వాదనలు వినిపిస్తూ, ఇమ్రాన్ ఖాన్ అమెరికా పౌరుడని, ఓసీఐ కార్డు హోల్డర్‌గా ఆయన హక్కులు పరిమితమని తెలిపారు. భారత పౌరులతో సమానంగా నిరసనల్లో పాల్గొనే హక్కు ఆయనకు లేదని వాదించారు. "ఇమ్రాన్‌కు ప్రజల్లో, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్‌లో మంచి ఫాలోయింగ్ ఉంది. నిరసన ఉద్దేశం తెలిసి కూడా ఆయన అందులో పాల్గొన్నారు" అని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఇమ్రాన్ ఖాన్ తరఫు న్యాయవాది స్పందిస్తూ, నిరసన నిర్వాహకులతో అతడికి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఇమ్రాన్ ఖాన్ భారత్ లోనే ఉండేందుకు అనుమతించాలని కోరుతూ, ఈ మేరకు అఫిడవిట్ దాఖలు చేస్తామని ప్రతిపాదించారు. అయితే, కోర్టు మాత్రం క్షమాపణకే మొగ్గు చూపాలని సూచించింది.

ఎన్నికల సంఘం అధికార పార్టీకి కొమ్ముకాయడం దారుణం

ఏజెంట్లను టీడీపీ గూండాలు అడ్డుకున్నారని జగన్ ఆరోపించారు. పోలీసుల సహకారంతోనే బయట ప్రాంతాల నుంచి వచ్చిన వారు దాడులకు పాల్పడి, తమ ఏజెంట్లను బూత్‌ల నుంచి బయటకు లాగేశారని తెలిపారు. ఓటర్ల స్లిప్పులు లాక్కొని, బూత్‌లను ఆక్రమించి రిగ్గింగ్, పైక్లింగ్‌కు పాల్పడ్డారని, వీటికి స్పష్టమైన వీడియో ఆధారాలున్నాయని పేర్కొన్నారు. అయితే, 70 బూత్‌లలో అక్రమాలు జరిగితే, కేవలం 4 బూత్‌లలో మాత్రమే రీపోలింగ్‌కు ఆదేశించడం దారుణమని జగన్ అన్నారు. ఇది ప్రజలను మభ్యపెట్టే కంటితుడుపు చర్య కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి వాటిని స్వేచ్ఛాయుత ఎన్నికలు అంటారా? అంటూ ఎన్నికల సంఘం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తరహా ఘటనలు కేవలం పులివెందులకే పరిమితం కాలేదని, రాష్ట్రవ్యాప్తంగా జరిగాయని జగన్ తెలిపారు. కడప, తిరుపతి, కర్నూలు, గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం కార్పొరేషన్లతో పాటు మాచర్ల, కుప్పం, పుత్తూరు, నంద్యాల వంటి అనేక మున్సిపాలిటీల్లోనూ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఈ అక్రమాలపై న్యాయపోరాటం చేస్తామని... గెలుపు ఆలస్యమైనా అంతిమంగా న్యాయం, ధర్మమే గెలుస్తాయని ఆయన పునరుద్ఘాటించారు.



పులివెందుల పులి అన్నారు

పాల్పడుతున్నాయని అన్నారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడులు జరగడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పులివెందుల జగన్ కుటుంబానికి రాజకీయ జాగీరు కాదని, అక్కడి ప్రజలు ఎవరికీ బానిసలు కారని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రజలను భయపెట్టి ఓట్లు పొందే రోజులు పోయాయన్నారు. ఓటు వేయడానికి వచ్చి, అది కూడా చేయకుండా వెనుదిరిగిన వ్యక్తి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం



హాస్యాస్పదంగా ఉందని జగన్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ప్రజల తీర్పును గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. పులివెందులలో ఫ్యాక్షన్ రాజకీయాలకు కాలం చెల్లిందని, ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



విద్యార్థుల బస్సు సమస్యను పరిష్కరించాలి

కందకుర్తి, పేపర్ మిల్, నీలా, సాటాపూర్ గ్రామాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలి



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/ అక్టోబర్ 2/ : బోధన్ పట్టణంలోని పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలకు వెళ్లే విద్యార్థుల రవాణా సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ (ఏ+ఎ) నాయకులు ఆర్టీసీ అధికారులను కోరారు. ఈ మేరకు ఏ+ఎ బోధన్ డివిజన్ కార్యదర్శి మదరోళ్ల నిఖిల్ ఆధ్వర్యంలో బోధన్ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. కందకుర్తి, పేపర్ మిల్, నీలా, సాటాపూర్ గ్రామాల విద్యార్థుల కోసం ఉదయం 8:30 గంటలకు కందకుర్తి నుంచి బోధన్‌కు, సాయంత్రం 4:30 గంటలకు బోధన్ నుంచి కందకుర్తికి ప్రత్యేక బస్సులు నడపాలని కోరారు. బస్సు సౌకర్యం లేక విద్యార్థులు ప్రతిరోజూ ఇబ్బందులు పడుతూ విద్యాసంస్థలకు ఆలస్యంగా చేరుకుంటున్నారని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి ప్రత్యేక బస్సు సర్వీసులు ప్రారంభించి విద్యార్థుల సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏ+ఎ సభ్యులు అర్షత్ ఖాన్, షేక్ ఖాజా మొయినుద్దీన్ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు. తెలంగాణ విద్యార్థి పరిషత్ (ఏ+ఎ) -- బోధన్ డివిజన్..

నేడు జిల్లాలో విద్యుత్తు వినియోగదారుల దినోత్సవం.

మెదక్? జిల్లా విద్యుత్తు శాఖ ఎస్?ఈ నారాయణ నాయక్.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 2 (జన సంఘర్షణ) : మెదక్? జిల్లాలో విద్యుత్తు వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు ఈనెల 3వ తేదీ మంగళవారం విద్యుత్తు వినియోగదారుల దినోత్సవం (కన్సూమర్స్? డే) నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యుత్తు శాఖ ఎస్?ఈ నారాయణ నాయక్? తెలిపారు. ఈ సందర్భంగా మెదక్?లోని తన కార్యాలయంలో మాట్లాడుతూ జిల్లాలో రైతులకు, గృహావసర విద్యుత్తు వినియోగదారులకు ధీర్ఘకాలికంగా విద్యుత్తు సమస్యలు ఏమైనా ఉన్నా, మీటర్లు, అధిక బిల్లులు వచ్చినా, రైతులకు ట్రాన్స్?ఫార్మర్లకు కానీ,విద్యుత్తు వైర్లకు సంబంధించి తదితర సమస్యలను నేరుగా జిల్లా వ్యాప్తంగా ఆయా సబ్? డివిజనల్? ఆఫీసు, మెదక్, తూప్రాన్ డివిజనల్? ఆఫీసు, మెదక్ జిల్లా సూపరింటెండెంట్? కార్యాలయాల్లో ఈనెల 3న మంగళవారం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే వినియోగదారుల దినోత్సవ ప్రత్యేక కార్యక్రమానికి వచ్చి తమ సమస్యలను తెలియజేస్తే వాటిని పరిష్కరించడం జరుగుతుందని ఎస్?ఈ నారాయణ నాయక్? తెలిపారు. దీంతో పాటు విద్యుత్తు వినియోగదారులకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా మెదక్? జిల్లాలోని ఆయా సబ్? డివిజనల్, డివిజనల్?, జిల్లా కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి వాటిని పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. మెదక్? జిల్లాకు సంబంధించి విద్యుత్తు వినియోగదారులు, రైతులు ఈనెల 3వ తేదీ సోమవారం నిర్వహించే వినియోగదారుల దినోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్?ఈ నారాయణ నాయక్? కోరారు.

ఫిర్యాదులను పరిష్కరించాలి.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 2 (జన సంఘర్షణ) : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వాటిని పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్ లు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగాఫిర్యాదుదారుల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించాలని, సమస్యకు సంబంధించిన వివరాలను నిర్ధారించుకుని నిబంధనల మేరకు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.ఫిర్యాదుల పరిష్కారంలో అనవసర జాప్యం చేయకుండా, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 62 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో భూ భారతి 25 ,ఇందిరమ్మ ఇండ్లు 12 ,పెన్షన్ 01,ఇతర 24 మొత్తం 62 అందాయన్నారు.ఎఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఝాన్సీ లింగాపూర్, లక్ష్మాపూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 2 (జన సంఘర్షణ) : మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝాన్సీ లింగాపూర్, లక్ష్మాపూర్ గ్రామాలలో సోమవారం పి ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచులు మానెగల్ల రామకృష్ణయ్య, గొల్లపల్లి నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాన్యం కొలువలు విషయంలో ఏ పరిస్థితుల్లో కూడా అవకతవకలు జరగకుండా చూడాలని ధాన్యం కొనుగోలుదారులకు సూచించారు. అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఈద్గా స్థలాన్ని వక్ఫ్ బోర్డులో నమోదు చేయాలి

- ఆక్రమణలకు గురికాకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి
- ముస్లిం మైనారిటీ రక్షణ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు



భద్రాద్రికొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, నవంబర్ 02(జనసంఘర్షణ): చర్ల మండల కేంద్రంలోని ఈద్గా స్థలాన్ని వక్ఫ్ బోర్డులో నమోదు చేసి, భవిష్యత్తులో ఆక్రమణలకు గురికాకుండా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ముస్లిం మైనారిటీ రక్షణ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు ఎస్.కె. జహీరుద్దీన్ భాష ప్రభుత్వాన్ని కోరారు. చర్ల మండల కేంద్రంలోని జమా మసీదులో ముస్లిం పెద్దల సమావేశం నిర్వహించగా, ఈ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా భాష మాట్లాడుతూ చర్ల ఎంపీడీవో కార్యాలయానికి ఎదురుగా ఉన్న సుమారు మూడు ఎకరాల భూమిని గతంలో ఈద్గా అవసరాల కోసం కేటాయించారని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ముస్లిం సమాజం పండుగలు, ప్రార్థనా కార్యక్రమాలను ఈ స్థలంలో నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ముస్లిం సమాజానికి భవిష్యత్తులో ఉపయోగపడేలా ఈ స్థలంలో షాదీఖానా, మదర్సా, కబరస్తాన్ తదితర అవసరాల కోసం భూమిని వినియోగించాలనే ఉద్దేశం ఉందన్నారు. అయితే కాలక్రమేణా ఈ భూమి ఆక్రమణలకు గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిం సమాజానికి ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ స్థలం అన్యాక్రాంతమవుతుండటం ముస్లిం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ భూమిని వక్ఫ్ బోర్డులో నమోదు చేయించాలని ముస్లిం పెద్దలు గతంలో పలుమార్లు ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, తహసీల్దార్ తదితర అధికారులను కలిసి విజ్ఞప్తి చేసినప్పటికీ ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో చర్యలు చేపట్టలేదని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భూమికి సంబంధించిన రెవెన్యూ రికార్డులను పరిశీలించి, నిబంధనల ప్రకారం వక్ఫ్ బోర్డులో నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. అలాగే భూమి హద్దులను గుర్తించి, ఆక్రమణలకు తావులేకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మత పెద్దలు ఎస్.కే. షాజహాన్, సలీం, అజీజ్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్ బచావో.. దేశ్ బచావో.. నినాదంతో ప్రజాస్వామ్య పరిరక్షణకు పిలుపు

ఓటు హక్కు విలువను కాపాడేందుకు సాగుతున్న పోరాటం అభినందనీయం - - శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి!!!!





నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/నవంబర్ 2/(జన సంఘర్షణ): ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ఓటు హక్కు విలువను కాపాడటం కోసం ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఓట్ బచావో.. దేశ్ బచావో..!!! అనే నినాదంతో ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజల్లో కల్పిస్తున్న అవగాహన, చూపుతున్న పోరాట స్ఫూర్తి అభినందనీయమని ఆమె తెలిపారు. ఓటు అనేది ప్రతి పౌరుడికి రాజ్యాంగం..!! కల్పించిన విలువైన హక్కు అని, ఆ హక్కును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్... పేర్కొన్నారు

స్థలం కొనుగోలు చేసినా.. రిజిస్ట్రేషన్ చేయడం లేదని బాధితుడి ఆవేదన

- 242 గజాల స్థలం విషయంలో యజమాని, గ్రామపంచాయతీ అధికారుల తీరుపై ఫిర్యాదు.. ప్రజావాణిలో ఎంపీడీవోకు వినతి
- న్యాయం జరగకపోతే జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను ఆశ్రయిస్తామని బాధితుడి హెచ్చరిక



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/ అక్టోబర్ 2/(జన సంఘర్షణ) : డబ్బులు చెల్లించి స్థలం కొనుగోలు చేసినప్పటికీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ..!!!! పూర్తికాకపోవడంతో బాధితుడు అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. తనకు న్యాయం చేయాలని కోరుతూ సుల్తాన్పేట్ గ్రామానికి చెందిన ఉచ్చేవార్ రాజు సోమవారం మద్నూర్ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.!!!. సుల్తాన్పేట్ చౌరస్తాలో పోచన్న అనే వ్యక్తి వద్ద 242 గజాల స్థలాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ రికార్డుల్లో 56/2024/296 టిఫిన్ సీరియల్ నంబరుతో ఉన్న స్థలానికి అప్పటి కార్యదర్శి ఇంటి నంబర్ 3-1 కేటాయించారని పేర్కొన్నారు. అయితే రిజిస్ట్రేషన్ కోసం వెళ్లినప్పుడు హద్దులు, ఇంటి నంబర్ సరిగా లేవని చెప్పడంతో ప్రక్రియ నిలిచిపోయిందని వివరించారు. అనంతరం పాత కార్యదర్శి పదవీ విరమణ..!!! చేయడంతో కొత్త కార్యదర్శిని సంప్రదించగా కొంత సమయం కావాలని చెప్పినట్లు తెలిపారు. ఆ తర్వాత స్థల యజమాని కొత్త ఇంటి నంబర్ తీసుకున్నప్పటికీ రిజిస్ట్రేషన్‌కు సహకరించడం లేదని రాజు ఆరోపించారు. ఈ విషయంపై న్యాయవాదిని సంప్రదించి లీగల్ నోటీసులు పంపించినా స్థల యజమాని..!!!!, గ్రామ సర్పంచ్, కార్యదర్శి నుంచి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థల కొనుగోలుకు సంబంధించిన ఆధారాలు, సాక్షులు తన వద్ద ఉన్నాయని తెలిపారు.

కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం: మండల స్థాయి అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించి తనకు న్యాయం చేయాలని ఉచ్చేవార్ రాజు కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను కలిసి పూర్తి వివరాలతో ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. స్థలం కొనుగోలు చేసిన వ్యక్తికి న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

హాస్టల్ ముసుగులో అక్రమ అండాల దందా.. ముఠా గుట్టురట్టు

పేద యువతులకు డబ్బు ఆశ చూపి అండాల సేకరణ.. ఫెర్టిలిటీ సెంటర్లకు విక్రయం.. తొమ్మిది మంది అరెస్ట్



ఠ జన సంఘర్షణ హైదరాబాద్: హాస్టల్ నిర్వహణ పేరుతో పేద యువతులను లక్ష్యంగా చేసుకుని అక్రమంగా అండాలు సేకరించి విక్రయిస్తున్న ముఠా వ్యవహారం హైదరాబాద్‌లో వెలుగుచూసింది. మహిళల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్న ఈ అక్రమ దందాపై పోలీసులు చర్యలు చేపట్టారు. సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని..!!! వెంకటేశ్వర కాలనీలో దుర్గాప్రసాద్ అనే వ్యక్తి శెట్టి వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ పేరుతో ఈ వ్యవహారం నడిపినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. వివిధ రాష్ట్రాలకు చెందిన పేద యువతులకు డబ్బు ఆశ చూపించి హైదరాబాద్‌కు తీసుకొచ్చి, వారి నుంచి అండాలు సేకరించి ఫెర్టిలిటీ సెంటర్లకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించి..!!! దుర్గాప్రసాద్‌తో పాటు మరో ఎనిమిది మందిని అరెస్టు చేశారు. హాస్టల్‌లో ఉన్న 15 మంది యువతులను ఉస్మానియా ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం రక్షణ గృహాలకు పంపించారు.

అధికారుల హెచ్చరిక: మహిళల ఆరోగ్యంతో చెలగాటమాడే ఇలాంటి అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని అధికారులు హెచ్చరిస్తున్నారు. అండాల సేకరణ, దానం వంటి వైద్య ప్రక్రియలు చట్టబద్ధమైన నిబంధనలు, వైద్యుల పర్యవేక్షణ, మహిళల స్వచ్ఛంద సమ్మతి మేరకే జరగాలి. అక్రమంగా అండాలు సేకరించడం, విక్రయించడం లేదా మహిళలను ప్రలోభాలకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు, యువతులు అపరిచితుల మాటలు..!!! నమ్మి మోసపోవద్దని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

కోటగిరిలో క్రికెట్ సందడి.. ఘనంగా ఫ్రెండ్స్ షార్ట్ బౌండరీ టోర్నమెంట్ ప్రారంభం

40 జట్లు బరిలోకి.. క్రీడాకారుల్లో ఉత్సాహం.. విజేతకు రూ.20 వేలు, రన్నరప్‌కు రూ.10 వేల నగదు బహుమతితో పాటు ఆకర్షణీయమైన ట్రోఫీలు



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో / నవంబర్ 2/(జన సంఘర్షణ): నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో యువత క్రీడా ప్రతిభకు వేదికగా ఫ్రెండ్స్ క్రికెట్ షార్ట్ బౌండరీ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. కోటగిరి సబ్‌స్టేషన్ సమీపంలోని మైదానంలో నిర్వహిస్తున్న ఈ క్రికెట్ పోటీలు గ్రామంలో క్రీడా సందడిని నింపాయి. టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, విద్యాసంస్థల ప్రతినిధులు హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. గ్రామ సర్పంచ్, మండల సర్పంచులు..!! ఫోరం కన్వీనర్ బర్ల మధుకర్, బీఆర్ఎస్ నాయకులు ఎం.ఏ. హకీమ్, బీజేపీ నాయకులు పబ్బ శేఖర్, శ్రీ వివేకానంద హైస్కూల్ యాజమాన్య సభ్యులు గోగినేని హనుమంతరావు, శ్రీ వేద హైస్కూల్ యాజమాన్య సభ్యులు తేల్ల రవికుమార్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ పోటీల్లో మొత్తం 40 జట్లు పాల్గొనడం..!!! విశేషం. గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్‌పై యువతకు ఉన్న ఆసక్తికి ఈ టోర్నమెంట్ నిదర్శనంగా నిలుస్తోంది. తమ ప్రతిభను చాటుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ప్రతి మ్యాచ్‌లోనూ విజయం కోసం జట్లు వ్యూహాత్మకంగా ఆడేందుకు సిద్ధమవుతున్నాయి.

భారీ నగదు బహుమతులు.. క్రీడాకారుల్లో మరింత జోష్: టోర్నమెంట్ నిర్వాహకులు....!!!! క్రీడాకారులను ప్రోత్సహించేలా నగదు బహుమతులను ప్రకటించారు. మొదటి స్థానంలో నిలిచే విజేత జట్టుకు రూ.20 వేల నగదుతో పాటు ట్రోఫీ, ద్వితీయ స్థానంలో నిలిచే రన్నరప్ జట్టుకు రూ.10 వేల నగదుతో పాటు ట్రోఫీ అందజేయనున్నారు. ఈ బహుమతులు క్రీడాకారుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతున్నాయి.

యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యం: క్రీడలు కేవలం గెలుపోటములకే పరిమితం కాకుండా యువతలో క్రమశిక్షణ, పట్టుదల, ఐక్యత, పరస్పర స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన వేదిక కల్పిస్తే మరింత ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతను సానుకూల మార్గంలో నడిపించడంతో పాటు గ్రామాల మధ్య స్నేహసంబంధాలను బలోపేతం చేస్తాయని తెలిపారు.

నిర్వాహకుల కృషికి గ్రామస్థుల అభినందనలు: ఈ టోర్నమెంట్ నిర్వహణ బాధ్యతలను హరికృష్ణ (చింటూ), శివ, మంజూర్, ముదస్సర్, హజూర్, కృష్ణ తదితరులు చేపట్టారు. వారి ఆధ్వర్యంలో పోటీలు కొనసాగనున్నాయి. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్థులు, వివిధ జట్ల సభ్యులు, క్రీడాభిమానులు పాల్గొని టోర్నమెంట్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు. కోటగిరి వేదికగా ప్రారంభమైన..!!!! ఈ క్రికెట్ టోర్నమెంట్ యువ క్రీడాకారుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ, క్రీడా ప్రతిభను వెలికితీసే మంచి అవకాశంగా నిలుస్తోంది. 40 జట్ల మధ్య జరిగే పోటీలు క్రీడాభిమానులకు ఆసక్తికరమైన క్రికెట్ వినోదాన్ని అందించనున్నాయి.

ప్రజావాణి ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి.



ఫిర్యాదుదారుల సమస్యలను నేరుగా విన్న జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 2 (జన సంఘర్షణ) : ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం అందించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక మోసాలు, వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించి, ఆయా సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా,విచారణ పురోగతిని బాధితులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని స్పష్టం చేశారు.ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ఎస్పీ సూచించారు.ప్రతి ఫిర్యాదును బాధ్యతగా తీసుకుని పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.

ప్రజావాణికి ఎనిమిది అర్జీలు రావడం జరిగింది.



రామాయంపేట ఎంపీడీవో సజీలుద్దీన్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 2 (జన సంఘర్షణ) : మెదక్ జిల్లా రామాయంపేట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో సజులుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 8 అర్జీలు రావడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. రెవెన్యూ కు సంబంధించి నాలుగు, ఇందిరమ్మ ఇండ్లకు రెండు, మున్సిపాలిటీ ఒకటి, పంచాయతీరాజ్ ఒకటి దరఖాస్తు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి రామాయంపేట తహసిల్దార్ రజిని కుమారి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

జాన్కంపేట్‌లో యథేచ్ఛగా స్టోన్ క్రషర్ తవ్వకాలు కనుమరుగవుతున్న కొండలు, గుట్టలు

- **మందుగుండు సామగ్రితో కొండల పేల్చివేత.. ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయని గ్రామస్తుల ఆవేదన..**
- **అక్రమ మొరం రవాణాపై ఆరోపణలు**
- **మైనింగ్ శాఖ అధికారుల పర్యవేక్షణ ఏదీ? కలెక్టర్ కింది స్థాయి సిబ్బంది మామూళ్ల మత్తులో ఉన్నారంటూ ప్రజల విమర్శలు**

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో /నవంబర్ 2/(జన సంఘర్షణ: నిజామాబాద్ జిల్లా జాన్కంపేట్ గ్రామ శివారులో కొనసాగుతున్న స్టోన్ క్రషర్ వ్యవహారం రోజురోజుకూ వివాదాస్పదంగా మారుతోంది. కొండలు, గుట్టలను యథేచ్ఛగా పేల్చివేస్తూ తవ్వకాలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలతో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ప్రకృతి సంపద కనుమరుగవుతోందని విమర్శిస్తున్నారు. స్టోన్ క్రషర్‌లో రాళ్లను పేల్చేందుకు భారీగా..!!!! మందుగుండు సామగ్రి వినియోగిస్తున్నారని, పేలుళ్ల కారణంగా సమీపంలోని ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ఎప్పుడు ఏ రాయి వచ్చి తమ ఇళ్లపై పడుతుందోనని భయంతో జీవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మైనింగ్ శాఖ అనుమతులకు మించి తవ్వకాలు జరుగుతున్నాయని..!!!!, రాళ్ల తవ్వకాలతో బయటపడుతున్న మొరంను ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోజుకు సుమారు 100 టిప్పర్ల మొరం తరలిస్తున్నారనే ఆరోపణలపైనా అధికారులు విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



అధికారుల పర్యవేక్షణ ఎక్కడ : కొండలు, గుట్టలు కనుమరుగవుతున్నా సంబంధిత శాఖల అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కలెక్టర్ నుంచి క్షేత్రస్థాయి వరకు పర్యవేక్షణ బాధ్యతలు ఉన్నప్పటికీ, కింది స్థాయి సిబ్బంది మామూళ్ల మత్తులో విధులు నిర్వహిస్తున్నారనే విమర్శలు గ్రామంలో వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

కలెక్టర్ జోక్యం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి స్టోన్ క్రషర్‌కు సంబంధించిన అనుమతులు, సర్వే నంబర్లు, భూమి విస్తీర్ణం, తవ్వకాల పరిధి, రాయల్టీ చెల్లింపులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపించాలని గ్రామస్తులు కోరుతున్నారు. పేలుళ్ల వల్ల ఇళ్లకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రజల భద్రతకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా మైనింగ్, రెవెన్యూ, పోలీస్, పర్యావరణ శాఖల అధికారులు..!!!! సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి అక్రమాలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే గ్రామస్తులంతా ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.

గమనిక: అక్రమ తవ్వకాలు, మామూళ్లు, అధికారుల నిర్లక్ష్యానికి సంబంధించిన అంశాలు గ్రామస్తులు వ్యక్తం చేసిన ఆరోపణలు మాత్రమే. అధికారిక విచారణలో నిర్ధారణ కావాల్సి ఉంది.

చిన్నారుల ప్రాణాలకు భరోసా.. వైద్య ఖర్చులకు నేనున్నా అంటూ పోచారం భరోసా

- **నిలోఫర్ ఆసుపత్రిలో నాటు బాంబుల పేలుడు బాధిత చిన్నారులకు పరామర్శ.. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన!**
- **డబ్బుల గురించి ఆలోచించవద్దు.. చిన్నారుల ఆరోగ్యమే ముఖ్యం.. అవసరమైతే నా సొంత ఖర్చులతోనైనా వైద్యం అందిస్తా**

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/నవంబర్ 2 (జన సంఘర్షణ): ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ధైర్యం చెప్పడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యతగా భావిస్తూ బాన్సువాడ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. తాడ్కోల్ గ్రామ శివారులో జరిగిన నాటు బాంబుల పేలుడు ఘటనలో గాయపడి హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరు చిన్నారులను సోమవారం ఆయన పరామర్శించారు. ఆదివారం తాడ్కోల్ గ్రామ శివారులోని..!!! ఎర్రమన్ను కుచ్చ ప్రాంతంలో పందుల వేట కోసం ఉపయోగించే పేలుడు పదార్థాలు ప్రమాదవశాత్తు పేలడంతో ఏడుగురు గాయపడ్డారు. వారిలో దండ్ల అంజలి (3), దండ్ల శ్రీదేవి (5) అనే ఇద్దరు చిన్నారులను మెరుగైన వైద్యం కోసం నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోచారం శ్రీనివాసరెడ్డి నేరుగా...!!!! ఆసుపత్రికి చేరుకుని చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న చికిత్స వివరాలను ఆరా తీసి, ఎలాంటి జాప్యం లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా పోచారం ప్రత్యేకంగా స్పందిస్తూ....!!! బాధిత కుటుంబాలకు ఆర్థిక ఇబ్బందులు ఉండవచ్చని, కానీ చిన్నారుల ఆరోగ్యం ఎంతో విలువైనదని పేర్కొన్నారు. డబ్బుల కారణంగా చిన్నారుల వైద్యంలో ఎలాంటి ఆటంకం కలగకూడదని, వైద్య ఖర్చుల విషయంలో కుటుంబ సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులతో మాట్లాడారు. అవసరమైతే తన సొంత డబ్బులు ఖర్చు చేసి అయినా చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం చిన్నారుల కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు...!!! అధైర్యపడవద్దని, చిన్నారులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. చిన్నారులు త్వరగా కోలుకుని మళ్లీ చిరునవ్వులతో తమ కుటుంబాల మధ్యకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో..!!!! నిలోఫర్ ఆసుపత్రి ఆర్ఎంఓ, ఆసుపత్రి సూపరింటెండెంట్, తాడ్కోల్ సర్పంచ్ రమేష్, మాజీ జడ్పీటీసీ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆపదలో ఉన్న చిన్నారులకు వైద్య భరోసా కల్పిస్తూ..!!! పోచారం చూపిన చొరవ బాధిత కుటుంబాలకు ధైర్యాన్ని ఇచ్చింది.





చలో ఆదిలాబాద్ రైతు గర్జనకు తరలివెళ్లిన కోటగిరి బీఆర్ఎస్ శ్రేణులు

గాంధారి ఎక్స్‌రోడ్ వద్ద కేటీఆర్‌కు ఘన స్వాగతం.. మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి ఫోటో దిగిన నాయకులు!!



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో / నవంబర్ 1 / (జన సంఘర్షణ): ఆదిలాబాద్ జిల్లా డైట్ మైదానంలో నిర్వహించిన చలో ఆదిలాబాద్ -- రైతు గర్జన మహాసభకు కోటగిరి మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మాజీ ఎంపీపీ వల్లేపల్లి సునీత శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నాయకులు సభకు బయలుదేరారు. మార్గమధ్యంలోని గాంధారి ఎక్స్‌రోడ్ వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు..!! ఘన స్వాగతం పలికారు. అనంతరం నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి నాయకులు ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు సమీర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శివ, వార్డు సభ్యులు అంబటి సౌజన్య, గంగ ప్రసాద్ గౌడ్, కమ్మరి గగన్, సాజిదా బేగం, నజీర్, మాజీ వార్డు సభ్యులు జలాల్, హాస్గుల గంగారం, తెల్ల చిన్న అరవింద్, కన్నం సాయిలు, బేగరీ మారుతి, హాస్గుల రవి, రాంపూర్ అనిల్, యాద్గాపూర్ హైమద్, సుద్దులం శ్రీనివాస్, బస్వాపూర్ ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో చికిత్స పొందుతున్న జుబేర్ భాయ్ కుమారుడిని పరామర్శించిన నాయకులు

త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష.. తండ్రి జుబేర్ భాయ్‌కు మనోధైర్యం కల్పించిన ఎమ్మార్పీఎస్, బీజేపీ నాయకులు.



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో / నవంబర్ 2 / (జన సంఘర్షణ): కోటగిరికి చెందిన జుబేర్ భాయ్ కుమారుడు గత వారం రోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్‌లోని మేడి కవర్ చిల్డ్రన్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న నాయకులు సోమవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి, సోంపూర్ పోచిరాం,...!! జుబేర్ భాయ్‌ను కలిసి ఆయన కుమారుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చిన్నారి త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని భగవంతుడిని ప్రార్థించారు. జుబేర్ భాయ్‌కు ధైర్యం చెబుతూ మనోధైర్యాన్ని కల్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో..!!! బీజేపీ నాయకులు పబ్బ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో 'ఓట్ బచావో – దేశ్ బచావో' సభకు పోచారం భాస్కర్ రెడ్డి హాజరు





- **బాన్సువాడ నుంచి 50 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఢిల్లీకి తరలివెళ్లిన మాజీ డీసీసీబీ చైర్మన్.**
- **ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, ఓటు హక్కు పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ నిరసన సభ.**

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో), నవంబర్ 2 (జన సంఘర్షణ): ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు విలువను కాపాడాలనే నినాదంతో ఢిల్లీలో నిర్వహించిన 'ఓట్ బచావో -- దేశ్ బచావో' భారీ బహిరంగ సభకు బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి సుమారు 50 మంది నాయకులు, కార్యకర్తలతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఢిల్లీలోని చారిత్రాత్మక రామ్‌లీలా మైదానంలో...!!!! కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఈ సభ నిర్వహించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల జాతీయ స్థాయి నాయకులు ఈ సభలో పాల్గొన్నారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ..!!! (ꝡ×=) ప్రక్రియలో అక్రమాలు జరిగాయంటూ కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తూ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకతను కాపాడాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా పోచారం భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో..!!! బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సభకు హాజరై తమ సంఘీభావం తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ హక్కులు, ఓటు హక్కు పరిరక్షణ కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. ఓటు హక్కు పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో..!!!" పారదర్శకత అనే నినాదంతో నిర్వహించిన ఈ సభలో బాన్సువాడ కాంగ్రెస్ శ్రేణుల భాగస్వామ్యం ప్రత్యేకంగా నిలిచింది.

ఢిల్లీలో కాంగ్రెస్ నేతల ఆత్మీయ సమావేశం.. షబ్బీర్ అలీ, సంజీవరెడ్డితో కలిసి పాల్గొన్న పోచారం భాస్కర్ రెడ్డి



ఎంపీ సురేష్ షెట్కర్ ఆహ్వానం మేరకు తేనీటి విందుకు హాజరు.. తెలంగాణ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో భేటీ

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో / నవంబర్ 2 / (జన సంఘర్షణ): దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఆత్మీయ సమావేశం జరిగింది. ఎంపీ సురేష్ షెట్కర్ ఆహ్వానం మేరకు మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి తేనీటి విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు షబ్బీర్ అలీ, సంజీవరెడ్డితో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు..!!! మహేష్ కుమార్ గౌడ్‌తో భేటీ అయి పలు రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ సమావేశం కాంగ్రెస్ నాయకుల మధ్య పరస్పర ఆత్మీయతకు వేదికగా నిలిచింది. తదితరులు పాల్గొన్నారు

ఢిల్లీలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ భవన్‌లో ఆత్మీయ భేటీ.. మాజీ ఎమ్మెల్యే ఆకుల లలితతో పాటు పలువురు ముఖ్య నాయకుల హాజరు



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో / నవంబర్ 2 / (జన సంఘర్షణ): దేశ రాజధాని ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో ఆత్మీయంగా మాట్లాడి పలు అంశాలపై చర్చించారు.ఈ భేటీలో మాజీ ఎమ్మెల్యే ..!!!లిఆకుల లలిత, మాజీ డీసీసీ అధ్యక్షుడు గడుగు గంగాధర్, కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, ఇప్ప శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ తిరుపరి భీమ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్, అంకం రాజు తదితరులు పాల్గొన్నారు.

అడవి బిడ్డల ఆకలి కేకలు

ఎల్‌నినో ఎండల్లో ఎండిపోయిన గిరిజన బతుకుల వ్యథాగీతం



జన సంఘర్షణ : అడవినే నమ్ముకొని బతికే బిడ్డల బతుకుల్లోన అనావృష్టి అలజడి రేపింది... ఎల్‌నినో ఎండలు! చెట్లను కన్నతల్లులుగా భావించే గిరిపుత్రులపై ప్రకృతి ప్రకోపం పెను పిడుగై పడింది! ఆకులు లేవు... అలసందలూ లేవు... అడవి దుంపల జాడ లేదు... వెదురు బియ్యం ఊసే లేదు! అడవంతా తిరిగినా అందని అటవీ సంపద ఆకలి కడుపులకు ఆవేదన మిగిల్చింది! భద్రాచలం మొదలు దుమ్ముగూడెం దాకా చర్ల నుంచి వెంకటాపురం వరకు ఇదే దీనగాథ! అటవీ ఉత్పత్తులతో కళకళలాడే సంతలు నేడు కొనుగోలుదారుల కోసం ఎదురుచూస్తున్నాయి! ఆదాయమిచ్చే వనరులు అడుగంటిపోతే ఆకలిని తీర్చే ఆధారాలు అంతరించిపోతే గిరిజనుల గుండెల్లో గుబులు రేగదా? గూడు నింపే గింజల కోసం గుండె తల్లడిల్లదా? ఆకుకూరల రుచులు కనుమరుగైపోతుంటే అడవి దుంపల ఆహ్లాదం దూరమైపోతుంటే తమ తరతరాల ఆహారపు అలవాట్లను విడిచి పరాయి మార్కెట్ల వైపు పయనించాలా? అడవిని కాపాడిన చేతులకే ఆకలి శిక్షా? ప్రకృతిని నమ్మిన బతుకులకే ఇంతటి పరీక్షా? అడవి బిడ్డల ఆకలికేకలు అరణ్యరోదనలై మారకముందే వారి కన్నీటిని తుడిచి, బతుకులకు భరోసా కల్పించాలి! అడవి సంపద తగ్గితే అది కేవలం ప్రకృతి నష్టం కాదు... అడవినే నమ్ముకున్న గిరిజనుల జీవనాధారం, ఆహార భద్రత, అస్తిత్వం ఎదుర్కొంటున్న సంక్షోభం! రచన :బత్తుల వెంకటేశ్వర్లు, (కవి) చర్ల. 9346505167

ఢిల్లీలో ఎంపీ సురేష్ షెట్కర్‌తో బాన్సువాడ కాంగ్రెస్ నాయకుల భేటీ!!

మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు.



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో / నవంబర్ 2 / (జన సంఘర్షణ): దేశ రాజధాని న్యూఢిల్లీలో ఈరోజు సాయంత్రం ఎంపీ సురేష్ షెట్కర్‌తో మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఆత్మీయంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాయకుల మధ్య పరస్పర పలకరింపులు, పలు రాజకీయ అంశాలపై చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో..!!! పోచారం భాస్కర్ రెడ్డితో పాటు బాన్సువాడ కాంగ్రెస్ నాయకులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు భవిష్యత్తులో దేశానికి మంచి నాయకులుగా ఎదగాలి కలెక్టర్.

- **రాష్ట్రస్థాయి మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో మెదక్ జిల్లా కు ప్రథమ స్థానం కైవసం.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 2 (జన సంఘర్షణ) : ఉత్తమ పార్లమెంటరిన్ గా అద్భుత ప్రతిభ సాధించిన ఆర్తి చంద్ర ను అభినందించిన జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో మాక్ పార్లమెంట్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని కలెక్టర్ ఘనంగా సత్కరించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూహైదరాబాద్‌లోని రాజ్‌భవన్=ా గోదావరి ఆడిటోరియంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 33 జిల్లాల నుండి మొత్తం 66 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ గా మెదక్ జిల్లా శంకరంపేట(ఆర్) మండలం తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని ఆర్తి చంద్ర వ్యవహరించడం జరిగిందని రాష్ట్రస్థాయిలో జరిగిన అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో రాష్ట్ర సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ మదన్మోహన్ గారి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం శుభ పరిణామంగా పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి మాక్ పార్లమెంటులో ప్రజాస్వామ్య వ్యవస్థ, పార్లమెంటరీ విధానాలపై అద్భుత ప్రదబి కనపరిచి ప్రథమ స్థానాన్ని దక్కించుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ, పార్లమెంటరీ విధానాలపై యువతకు అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.




విద్యార్థులు భవిష్యత్తులో దేశానికి మంచి నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు.పదవ తరగతిలో రాష్ట్రస్థాయిలో మంచి ర్యాంకు సాధించాలని భవిష్యత్తులో ఉన్నతస్థానాలకు ఎదగాలని సూచించారు ఆర్తి చంద్రను ఆమెకు గైడ్ టీచర్ గా వ్యవహరించినవ్యవహరించినటువంటి లింగమయ్య పిజిటిని , పాఠశాల ప్రిన్సిపాల్ ను, వీరికి సహకరించిన సోషల్ ఫోరం బాధ్యులు నర్సింలు మరియు రవిబాబులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు,ఏ ఎం ఓ సుదర్శన్ మూర్తి, సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్-2026 ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా పూర్తి చేయాలి.

- **రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి.**
- **ఏఎస్‌డీ జాబితా, డిలీషన్ జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలి.**
- **ఫారం-6, 7, 8 దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి.**
- **ప్రతి తొలగింపు,మార్పునకు సరైన ఆధారాలతో స్పీకింగ్ ఆర్డర్లు జారీ చేయాలి.**
- **రికార్డులు, ఆధారాలను పక్కాగా నిర్వహించాలి.**
- **నవంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రచురణకు సిద్ధం కావాలి.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 2 (జన సంఘర్షణ) : తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్-2026) ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్-2026 ప్రక్రియ పురోగతి, పెండింగ్‌లో ఉన్న అంశాలు, తుది ఓటర్ల జాబితా ప్రచురణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఏఎస్‌డీ (ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్) జాబితాలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన ఓటర్లు,డూప్లికేట్ ఓటర్ల వివరాలను సంబంధిత ఆధారాలతో ధ్రువీకరించాలని, సరైన విచారణ లేకుండా ఏ ఒక్క అర్హులైన ఓటరు పేరు తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. డిలీషన్ జాబితాలో ఉన్న ప్రతి ఓటరు వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని, పేరు తొలగించడానికి గల కారణాలు, అందుకు సంబంధించిన ఆధారాలను తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు.ఓటరు నుంచి వచ్చిన అభ్యంతరాలు, వివరణలు, సమర్పించిన పత్రాలను కూడా పరిగణనలోకి తీసుకొని ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఫారం-6 ద్వారా కొత్త ఓటరు నమోదుకు వచ్చిన దరఖాస్తులు, ఫారం-7 ద్వారా వచ్చిన అభ్యంతరాలు, ఓటరు పేరు తొలగింపునకు సంబంధించిన అభ్యర్థనలు, ఫారం-8 ద్వారా వచ్చిన చిరునామా మార్పులు, ఓటరు వివరాల సవరణలు తదితర దరఖాస్తుల పరిష్కార స్థితిని నిరంతరం సమీక్షించాలని ఆదేశించారు. ఎలాంటి దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా నిర్ణీత గడువులోగా విచారణ పూర్తి చేసి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఓటర్ల జాబితాలో పేరు చేర్పులు,తొలగింపులు, మార్పులకు సంబంధించి అధికారులు తీసుకునే ప్రతి నిర్ణయానికి స్పష్టమైన కారణాలు తెలియజేస్తూ స్పీకింగ్ ఆర్డర్లు జారీ చేయాలని సూచించారు. ప్రతి కేసుకు సంబంధించిన నోటీసులు, నోటీసుల అందజేత వివరాలు, విచారణ నివేదికలు, ఓటర్లు సమర్పించిన ఆధారాలు, సంబంధిత పత్రాలను క్రమపద్ధతిలో భద్రపరచాలని తెలిపారు. భవిష్యత్తులో ఏవైనా అభ్యంతరాలు వచ్చినప్పుడు సంబంధిత రికార్డులు అందుబాటులో ఉండేలా పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. నోటీసులు జారీ చేసిన ప్రతి ఓటరుకు నిబంధనల ప్రకారం స్పందించేందుకు, తమ వాదనలు వినిపించేందుకు తగిన అవకాశం కల్పించాలని తెలిపారు. క్షేత్రస్థాయి విచారణను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ప్రతి దశలో తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. జిల్లాల వారీగా ఏఎస్‌డీ జాబితా, డిలీషన్ జాబితా, ఫారం-6, 7, 8 దరఖాస్తుల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. తుది ఓటర్ల జాబితా ప్రచురణకు ముందు అన్ని వివరాలను మరోసారి పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఎస్ఐఆర్-2026 ప్రక్రియకు సంబంధించి సవరించిన షెడ్యూల్‌ను ప్రకటించిన నేపథ్యంలో, నవంబర్ 26, 2026వ తేదీలోగా నోటీసుల జారీ, విచారణలు, క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. నవంబర్ 30, 2026వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించాల్సి ఉన్నందున, ఈ గడువులను దృష్టిలో ఉంచుకొని అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల విభాగానికి చెందిన అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



మంత్రాల నెపంతో కుటుంబంపై వరుస దాడులు.

శరణ్య చేయి విరగొట్టిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 2 (జన సంఘర్షణ) : ఎస్పీ,అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఆర్టీఐ స్టేట్ డిప్యూటీ సెక్రటరీ మేకల పోచయ్య మెదక్ నవంబర్ 3 లోకల్ గైడ్)పట్టణంలోని గోల్కొండ వీధిలో మంత్రాలు చేస్తున్నారనే నెపంతో ఓ కుటుంబంపై వరుస దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్టీఐ సభ్యుడు మేకల పోచయ్య డిమాండ్ చేశారు. ఒకే కుటుంబంపై గోల్కొండ వీధికి చెందిన కొందరు నిందితులు మూడు సార్లు దాడికి పాల్పడ్డారని, ఈ దాడుల్లో శరణ్య అనే యువతి చేయి విరిగిందని ఆయన తెలిపారు.నిందితుల వేధింపులు, దాడుల కారణంగా తమ కుటుంబానికి ప్రాణభయం ఉందని బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్‌లకు వినతిపత్రాలు సమర్పించి తమకు రక్షణ కల్పించాలని కోరారు.ఒకే కుటుంబంపై పలుమార్లు దాడులు జరగడం ఆందోళనకరమని మేకల పోచయ్య పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి ప్రాణహాని ఉందని, అధికారులు వెంటనే స్పందించి వారి నివాస ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేశారు. కుటుంబంపై దాడులకు పాల్పడిన వారిని గుర్తించి, ఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.బాధిత కుటుంబానికి తగిన పోలీసు రక్షణ కల్పించి, భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా జిల్లా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని మేకల పోచయ్య డిమాండ్ చేశారు.



విద్యతోనే భవిష్యత్తు ఉన్నతంగా మారుతుంది



యాదాద్రిభువనగిరి జిల్లా-మోటకొండూర్/నవంబర్2(జన సంఘర్షణ): మోటకొండూర్ మండలం కాటేపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) గ్రామ కమిటీల నిర్మాణంలో భాగంగా నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొంపెల్లి పరశురాము మాదిగ ఆధ్వర్యంలో ఈ కమిటీ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యతోనే భవిష్యత్తు ఉన్నతంగా మారుతుందని, ప్రతి మాదిగ విద్యార్థి ఎస్సీ వర్గీకరణ ఫలాలను అందిపుచ్చుకొని క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ కాటేపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎం. ప్రవీణ్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా జి. శివ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా జి. నరేష్ మాదిగ, అధికార ప్రతినిధిగా జి. శ్రీరామ్ మాదిగ, సోషల్ మీడియా కన్వీనర్‌గా జి. ప్రసాద్ మాదిగలను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా సాయికుమార్, రాము, గౌతమ్, రామ్ చరణ్, కార్తీక్, శంకర్, చిన్న, దుర్గ ప్రసాద్ తదితరులను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మోటకొండూర్ గ్రామ శాఖ అధ్యక్షులు బోగారం వీరేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి బొట్ల నవీన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు దుర్గాప్రసాద్, ఉపేందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్ ఖిల్లా పై 60 అడుగుల శాశ్వత జాతీయ జెండా ఏర్పాటు చేయాలి.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 2 (జన సంరక్షణ) : మెదక్ జిల్లా కేంద్రంలోని ఖిల్లాపై వున్నా సింహా ద్వారం వద్ద 60 అడుగుల ఎత్తైన జాతీయ జెండాను ఏర్పాటు చేయాలని కోరుతూ మెదక్ జిల్లా స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నాగేష్ మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మెదక్ ఖిల్లా జిల్లాలోని ప్రముఖ చారిత్రక, పర్యాటక ప్రదేశాలలో ఒకటని, ప్రతిరోజూ స్థానిక ప్రజలు, విద్యార్థులు, పర్యాటకులు సందర్శిస్తుంటారని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.ఖిల్లా సింహా ద్వారం వద్ద 60 అడుగుల శాశ్వత జాతీయ జెండాను ఏర్పాటు చేయడం ద్వారా మెదక్ ఖిల్లా అందం, ప్రాధాన్యత మరింత పెరగడంతో పాటు జాతీయ సమైక్యత, దేశభక్తి, దేశ గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. అలాగే ఈ జాతీయ జెండా మెదక్ యువత, క్రీడాకారులకు స్ఫూర్తినిచ్చేలా ఉంటుందని, స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం వంటి జాతీయ పర్వదినాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని తెలిపారు. మెదక్ జిల్లా చారిత్రక వారసత్వం, పర్యాటక అభివృద్ధికి కూడా ఇది దోహదపడుతుందని వివరించారు.జాతీయ జెండా ఏర్పాటు కోసం అవసరమైన స్థంభం, పునాది, లైటింగ్, భద్రత మరియు నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను నిబంధనల ప్రకారం చేపట్టాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ నాగేష్ గారికి మెమోరాండం అందజేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా స్పోర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు జుబేర్ అహ్మద్‌తో పాటు ఎం ఎల్ ఎన్ రెడ్డి, నందిని శ్రీనివాస్, చకిలం శ్రీనివాస్, అర్జున్, అవినాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మెదక్ జిల్లా కలెక్టర్‌కు 27వ వార్డు కౌన్సిలర్ ఫిర్యాదు.



- గోల్కొండ వీధి పాఠశాలలో ఆయా నియామకంపై అభ్యంతరం.
- అర్హులైన అభ్యర్థికి అన్యాయం చేస్తున్నారని ఆరోపణ.
- పాఠశాల సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 2 (జన సంఘర్షణ) : మెదక్ పట్టణంలోని గోల్కొండ వీధి ఎస్సీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఆయా పోస్టు నియామకంలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని 27వ వార్డు కౌన్సిలర్‌తో పాటు ఎస్సీ కాలనీ అభివృద్ధి కార్యనిర్వాహక కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు.ఈ మేరకు మెదక్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు సమర్పించారు.అర్హురాలైన అభ్యర్థి అయితారం భవానిని ఉద్దేశపూర్వకంగా పక్కనపెడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసీ), గోల్కొండ కాలనీ ప్రజల సమక్షంలో తీర్మానం చేసినప్పటికీ, ఆయా పోస్టు నియామకంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఈ వ్యవహారంలో విద్యాశాఖ అధికారి పాఠశాల ఉపాధ్యాయుల పాత్రపై విచారణ జరిపించాలని కోరారు. పాఠశాల సిబ్బంది కారణంగా స్థానిక నాయకుల మధ్య వివాదాలు,గొడవలు ఏర్పడుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.కావున, ఆయా పోస్టు నియామకంపై సమగ్ర విచారణ జరిపి,వాస్తవాలను వెలికితీయాలని,బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గోల్కొండ వీధి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను మార్చే అంశాన్ని పరిశీలించాలని, ఎస్ఎంసీ తీర్మానాన్ని, కాలనీ ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మున్నూరు కాపుల ఐక్యతకు డిజిటల్ బాట
సభ్యత్వ నమోదు కోసం ప్రత్యేక వెబ్‌సైట్ ఆవిష్కరణ



ఆన్‌లైన్‌లో సభ్యత్వ నమోదు.. సభ్యత్వ కార్డుతో పాటు ఓటర్ ఐడీ పొందే అవకాశం -- మాసుల శ్రీనివాస్



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/, నవంబర్ 1 /(జన సంఘర్షణ): మున్నూరు కాపుల ఐక్యత, సంఘటిత శక్తి, సామాజిక, రాజకీయ అభ్యున్నతే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని మాసుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మున్నూరు కాపులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ మున్నూరుకాపు సంఘం (పటేల్స్) ఆధ్వర్యంలో ప్రత్యేక సభ్యత్వ నమోదు వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. వేములవాడలోని రాజరాజేశ్వరి....!! మున్నూరు కాపు సత్రంలో నిర్వహించిన తెలంగాణ మున్నూరుకాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర ఎన్నికల సమావేశానికి బోధన్ ప్రాంతానికి చెందిన మున్నూరు కాపు సంఘ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు రూపొందించిన షషష.ఎబఅఅబ–తీబఎఘజూబయిఅస్ఘుఎ.శీతీస్త్ర వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ....!!! వెబ్‌సైట్ ద్వారా సభ్యులు ఆన్‌లైన్‌లో సులభంగా సభ్యత్వం నమోదు చేసుకోవచ్చని, సభ్యత్వ కార్డుతో పాటు ఓటర్ ఐడీ కార్డు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి కూడా సభ్యత్వం పొందవచ్చని వివరించారు. ఈ ఐడీ కార్డు ద్వారా తెలంగాణ..!;;; మున్నూరుకాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉంటుందని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ....!!! మున్నూరు కాపులందరూ కుల, ప్రాంతీయ విభేదాలను పక్కనపెట్టి ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. సంఘంలోని ఎవరికైనా ఏదైనా అవసరం వచ్చినప్పుడు పరస్పరం అండగా నిలవాలని, ఐక్యతతోనే సామాజిక హక్కులను సాధించుకోవచ్చని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో రాజకీయ పార్టీలు మున్నూరు కాపు..!!!! బీసీ సామాజిక వర్గానికి సముచిత ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఎన్నికల్లో తగిన సంఖ్యలో టికెట్లు కేటాయించడంతో పాటు నామినేటెడ్ పదవుల్లోనూ తగిన అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో..!!!! బీర్కూర్ బుజ్జి, మాసుల శ్రీనివాస్, తోట శ్రీనివాస్, గంధపు శ్రీపాద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు వివరాలు: వెబ్‌సైట్:..!!!

ష్ణష.ఎబఅఅబతీబఎఘజూబ–యిఅస్ఘుఎ.శీతీస్త్ర నమోదు విధానం: వెబ్‌సైట్ లేదా క్యూఆర్ కోడ్ ద్వారా ప్రయోజనం: సభ్యత్వ కార్డు, ఓటర్ ఐడీ కార్డు పొందే అవకాశం సంప్రదించవలసిన వారు: కొండ దేవయ్య పటేల్, సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు ఫోన్: 9246336656 మున్నూరు కాపుల ఐక్యతే మన బలం..!! సంఘటితంగా ముందుకు సాగితేనే సామాజిక గుర్తింపు, రాజకీయ ప్రాతినిధ్యం, హక్కుల సాధన సాధ్యమవుతుందని సమావేశంలో పలువురు అభిప్రాయపడ్డారు.క్ ఖిల్లా జిల్లాలోని ప్రముఖ చారిత్రక, పర్యాటక ప్రదేశాలలో ఒకటని, ప్రతిరోజూ స్థానిక ప్రజలు, విద్యార్థులు, పర్యాటకులు సందర్శిస్తుంటారని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.ఖిల్లా సింహా ద్వారం వద్ద 60 అడుగుల శాశ్వత జాతీయ జెండాను ఏర్పాటు చేయడం ద్వారా మెదక్ ఖిల్లా అందం, ప్రాధాన్యత మరింత పెరగడంతో పాటు జాతీయ సమైక్యత, దేశభక్తి, దేశ గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. అలాగే ఈ జాతీయ జెండా మెదక్ యువత, క్రీడాకారులకు స్ఫూర్తినిచ్చేలా ఉంటుందని, స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం వంటి జాతీయ పర్వదినాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని తెలిపారు. మెదక్ జిల్లా చారిత్రక వారసత్వం, పర్యాటక అభివృద్ధికి కూడా ఇది దోహదపడుతుందని వివరించారు.జాతీయ జెండా ఏర్పాటు కోసం అవసరమైన స్థంభం, పునాది, లైటింగ్, భద్రత మరియు నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను నిబంధనల ప్రకారం చేపట్టాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ నాగేష్ గారికి మెమోరాండం అందజేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా స్పోర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు జుబేర్ అహ్మద్‌తో పాటు ఎం ఎల్ ఎన్ రెడ్డి, నందిని శ్రీనివాస్, చకిలం శ్రీనివాస్, అర్జున్, అవినాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కేటీఆర్‌ను కలిసిన డాక్టర్ ఎం.ఏ. హకీమ్

ఆదిలాబాద్ రైతు గర్జన సభకు పోతంగల్ మండలం నుంచి భారీగా తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు.. కేటీఆర్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయిన డాక్టర్ హకీమ్..!!!!



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో / నవంబర్ 2 / (జన సంఘర్షణ): ఆదిలాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు గర్జన సభకు పోతంగల్ మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మండల బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ ఎం.ఏ. హకీమ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సభకు హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు గర్జన సభకు ముఖ్య అతిథిగా..!;!! హాజరైన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను పోతంగల్ మండల ముఖ్య నాయకుడు డాక్టర్ ఎం.ఏ. హకీమ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం డాక్టర్ ఎం.ఏ. హకీమ్ మాట్లాడుతూ..!!!!.. ఆదిలాబాద్‌లో నిర్వహించిన రైతు గర్జన సభను విజయవంతం చేసేందుకు కృషి చేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న కరువు పరిస్థితులు సహజంగా వచ్చినవి కావని, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వల్లే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో..!!!! వినియోగించుకుంటే తెలంగాణలో సాగునీటి సమస్యలను అధిగమించేందుకు అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల సంక్షేమం, సాగునీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించి తగిన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో..!!! పోతంగల్ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అత్యాధునిక సాంకేతిక పరికరాలతో భూ రీ సర్వే.





ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 2 (జన సంఘర్షణ) : అత్యాధునిక సాంకేతిక పరికరాలతో భూ రీ సర్వే చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు.సోమవారం కలెక్టర్ భూ రీ సర్వే పరికరాలను భూ సర్వే ఏ డి కిషన్,సంబధిత శాఖ ఉద్యోగులకు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ రీ సర్వే లో కచ్చితత్వాన్ని అమలు చేయడానికి, పకడ్బందీగా సర్వే నిర్వహించడానికి, సమయ భావాన్ని తగ్గించి, పారదర్శకమైన భూ సర్వే కోసం అత్యాధునిక సాంకేతిక పరికరాలు ఉపయోగపడతాయన్నారు.

ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి కోసం నా పైన నాటి ఎమ్మెల్యే నేటి మంత్రి ఎన్ని కేసులు పెట్టిన భరించాడానికి సిద్ధమే



ములుగు జిల్లా,ఏటూరునాగారం మండలం, నవంబర్ 02(జనసంఘర్షణ): ఏటూరునాగారం మండల కేంద్రం లో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డాక్టర్ జాడి రామరాజు నేత పత్రిక ప్రకటన చేసినారు, అదేవిదంగా నాటి స్థానిక ములుగు ఎమ్మెల్యే నేటి పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి అధికారం అడ్డుపెట్టుకొని అక్రమ కేసులు పెడితే ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి గురించి ప్రశ్నిస్తూనే ఉంటాను అన్నారు, ఇప్పటికైనా మంత్రి కి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలు ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ ఆమోదం పొందే విదంగా చూడాలని దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ 160చెక్ డ్యామ్ లు నిర్మాణం చేసి ఏటూరునాగారం, మంగపేట,తాడ్వాయి, కన్నాయిగూడెం, వాజేడు,వెంకటాపురం మండలంలో ఉన్నా చెరువు లు నింపి సాగు నీరు త్రాగు నీరు ఇస్తానని చెప్పి ఒక్క గుంట భూమి నీరు ఇచ్చిన చరిత్ర ఉన్నదా అన్నారు. అదేవిదంగా నాడు ఎమ్మెల్యే గా ఇసిక క్వారీలవలన రోడ్లు రైలు పట్టాల లెక్క అవుతూ అక్షిడెంట్ అవుతున్నాయి, అంటూ నాడు మాట్లాడిన నాటి ఎమ్మెల్యే నేడు మంత్రి రోజుకు 300లారీలుపోతుంటే రోజుకో యాక్షిడెంట్ అవుతుంటే ఎందుకు స్పందించక పోవడానికి కారణం ఏమిటో చెప్పాలని అన్నారు. అదేవిదంగా ఇప్పటికైనా ఏజెన్సీ ప్రాంత కాంగ్రెస్ నాయకులు ఏజెన్సీ ప్రాంతఅభివృద్ధి గురించి నాటి ఎమ్మెల్యే నేటి మంత్రి ప్రశ్నించకుండా పాలాభిషేకం చేస్తూ ఏజెన్సీ ప్రాంతం ను ఎడారిగా చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డాక్టర్ జాడి రామరాజు నేత అన్నారు.

నాటు బాంబుల పేలుళ్ల బాధితులకు బీఆర్ఎస్ నాయకుల పరామర్శ



బాన్సువాడ ఎర్రమన్నుకుచ్చ ప్రాంతంలో పేలుళ్ల ఘటన.. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో..!!! క్షతగాత్రులను పరామర్శించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, అందే రాజు

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో / నవంబర్ 2 / (జన సంఘర్షణ): బాన్సువాడ: కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని ఎర్రమన్నుకుచ్చ ప్రాంతంలో చోటుచేసుకున్న నాటు బాంబుల పేలుళ్ల ఘటనలో తీవ్రంగా గాయపడిన బాధితులను బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్..!!! జుబేర్, బీఆర్ఎస్ నాయకుడు అందే రాజు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులకు!!! మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి వైద్య సిబ్బందిని కోరారు. బాధితులకు అవసరమైన వైద్య సహాయం అందేలా చూడాలని సూచించారు. ఎర్రమన్నుకుచ్చ ప్రాంతంలో జరిగిన ఈ పేలుళ్ల ఘటనతో స్థానికంగా ఆందోళన నెలకొంది. ఘటనకు సంబంధించిన కారణాలు, ఇతర పూర్తి వివరాలు పోలీసుల విచారణ అనంతరం వెల్లడికానున్నాయి. బాధితులు..! త్వరగా కోలుకోవాలని బీఆర్ఎస్ నాయకులు ఆకాంక్షించారు.

మాధవనగర్ రైల్వే బ్రిడ్జి పనుల జాప్యంపై అఖిలపక్షం పోరుబాట!!!

దీపావళి తర్వాత ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడికి అఖిలపక్షం కార్యాచరణ.. నిర్మాణ పనులు వేగవంతం చేయాలని డిమాండ్



నిజామాబాద్ / (జన సంఘర్షణ): నిజామాబాద్ నగరంలోని మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో జరుగుతున్న జాప్యంపై అఖిలపక్ష నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఉద్యమ కార్యాచరణకు సిద్ధమయ్యారు. నిజామాబాద్ జిల్లా డెవలప్‌మెంట్ ఫోరం..!!! ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొని బ్రిడ్జి నిర్మాణ పనుల జాప్యంపై చర్చించారు. ఈ సందర్భంగా..!!! బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజలకు ఎదురవుతున్న రవాణా సమస్యలకు పరిష్కారం చూపాలని నాయకులు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారానికి సంబంధించి తదుపరి..!!! కార్యాచరణలో భాగంగా దీపావళి పండుగ అనంతరం ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడి కార్యక్రమం చేపట్టాలని అఖిలపక్షం నిర్ణయించినట్లు సమాచారం. మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం..!! పూర్తయితే ప్రజలకు రవాణా పరంగా ఎంతో ఉపశమనం కలగనుంది. ఈ నేపథ్యంలో నిర్మాణ పనుల జాప్యాన్ని నివారించి త్వరితగతిన పూర్తి చేయాలని అఖిలపక్ష నాయకులు కోరుతున్నారు.

దుర్కి శివారులో ఘోర రోడ్డు ప్రమాదం గుర్తుతెలియని మహిళ దుర్మరణం

765డీ జాతీయ రహదారిపై వెనుక నుంచి ఢీకొట్టి పరారైన గుర్తుతెలియని వాహనం.. మృతురాలి ఆచూకీ కోసం పోలీసుల అన్వేషణ

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో / నవంబర్ 2 / (జన సంఘర్షణ): బాన్సువాడ: కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలం దుర్కి గ్రామ శివారులోని 765డీ జాతీయ రహదారిపై శనివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి ఢీకొట్టడంతో సుమారు 50 నుంచి 60 ఏళ్ల వయస్సు గల మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...!!!. శనివారం రాత్రి సుమారు 7.20 గంటల సమయంలో మహిళ నెమ్లి నుంచి దుర్కి వైపు కాలినడకన వెళ్తుండగా, వెనుక నుంచి వేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ఆమెను ఢీకొట్టి ఆగకుండా వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో మహిళ తలకు, శరీరంలోని ఇతర భాగాలకు తీవ్ర గాయాలు కావడంతో ప్రాణాలు కోల్పోయింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు..!!! జింక శ్రవణ్, చాకలి శైలు వెంటనే దుర్కి గ్రామ పంచాయతీ కార్యదర్శి రామావత్ సరితకు సమాచారం అందించారు. ఆమె పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని అంబులెన్స్ ద్వారా బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

మృతురాలి వివరాల కోసం పోలీసుల విజ్ఞప్తి : మృతురాలి వయస్సు సుమారు 50 నుంచి 60 ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు తెలిపారు. ఆమె గోధుమ వర్ణం, గుండ్రని ముఖం, నలుపు-తెలుపు కలిసిన జుట్టు కలిగి ఉందని, ఎత్తు సుమారు ఐదు అడుగుల రెండు అంగుళాలు ఉంటుందని వివరించారు. ప్రమాద సమయంలో..!!!! నారింజ రంగు చీర, నీలిరంగు జాకెట్ ధరించి ఉందని, కుడిచేతికి గాజు లేదా కడియం ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. మృతురాలిని గుర్తించినవారు..!!!!, ఆమె కుటుంబ సభ్యులు లేదా బంధువుల వివరాలు తెలిసినవారు వెంటనే నసురుల్లాబాద్ పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై ఆర్. సాయి కృష్ణ కోరారు. ప్రస్తుతం మృతదేహాన్ని బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు.

సమాచారం ఇవ్వాల్సిన ఫోన్ నంబర్లు: - 8712686174 - నసురుల్లాబాద్ పోలీస్ స్టేషన్:!! 8712666220 ఎస్సై ఆర్. సాయి కృష్ణ.ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించడంతో పాటు మృతురాలి కుటుంబ సభ్యుల ఆచూకీ తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతురాలి వివరాలు తెలిసినవారు పోలీసులకు సమాచారం అందించి గుర్తింపు ప్రక్రియకు సహకరించాలని కోరారు.



చౌటుప్పల్ జోగిని హత్య కేసులో కీలక పరిణామం. నిర్మల్‌లో నిందితుల అరెస్ట్

- **గంజాల్ టోల్‌ప్లాజా వద్ద పోలీసుల తనిఖీల్లో పట్టుబడిన నిందితులు..**
- **మధ్యప్రదేశ్‌కు పరారయ్యే ప్రయత్నం విఫలం**
- **1.4 కిలోల బంగారం, 3 కిలోల వెండి, నగదు స్వాధీనం.. పోలీసుల చాకచక్యంపై ఎస్పీ జానకి షర్మిల అభినందనలు**

నిర్మల్ /నవంబర్ 2/ (జన సంఘర్షణ): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో గత నెల 31న జరిగిన జోగిని రాళ్లబండి సుధాకర్ స్వామి (50) హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. హత్య అనంతరం నగలు, నగదుతో పరారైన నిందితులను నిర్మల్ జిల్లా పోలీసులు ఆదివారం రాత్రి పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....!! హత్య అనంతరం దోచుకున్న సొత్తుతో నిందితులు టాటా హారియర్ వాహనంలో మధ్యప్రదేశ్‌కు పారిపోయేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో నిర్మల్ రూరల్ ఎస్ఐ లింబాద్రి తన సిబ్బందితో కలిసి గంజాల్ టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. అనుమానాస్పదంగా కనిపించిన..!!! నిందితులు పోలీసుల నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించగా, అప్రమత్తమైన పోలీసులు చాకచక్యంగా వెంబడించి వారిని అదుపులోకి తీసుకున్నారు.

భారీగా బంగారం, వెండి, నగదు స్వాధీనం : నిందితుల నుంచి సుమారు 1.4 కిలోల బంగారం, 3 కిలోల వెండి, రూ.9 లక్షల నగదుతో పాటు వారు ప్రయాణిస్తున్న టాటా హారియర్ వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను, స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి విచారణ నిమిత్తం యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా..!! విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న నిర్మల్ రూరల్ ఎస్ఐ లింబాద్రి, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అభినందించారు. చౌటుప్పల్ హత్య కేసులో నిందితులు..!!



నిర్మల్ జిల్లా పోలీసులకు చిక్కడంతో కేసు దర్యాప్తులో కీలక ముందడుగు పడింది.

అనారోగ్యంతో మృతి చెందిన ఎర్ర ఆశయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.

కాంగ్రెస్ పార్టీ నాయకుడు, లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 2 (జన సంఘర్షణ) : మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండలం అదే గ్రామానికి చెందిన ఎర్ర ఆశయ్య అనారోగ్య కారణంతో మరణించారు వారి కుటుంబ పరిస్థితిని గమనించి ఇట్టి సమాచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ గారికి తెలియజేయగా వారి ఊరికి చేరుకొని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నోముల శ్రీకాంత్, నరసింహులు,కుమార్, రాములు,బాల్రాజు,దేవయ్య, మైసమ్మ, పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



పోతంగల్ ప్రజావాణికి ఒక్క వినతి కూడా రాలేదా..? అధికారుల ప్రచార లోపంపై ప్రజల్లో చర్చ!

20 గ్రామాల పరిధి ఉన్న మండలంలో ప్రజావాణికి స్పందన కరువు.. కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమయ్యారా? జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని ప్రజల విజ్ఞప్తి



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో / నవంబర్ 2 : పోతంగల్: ప్రజా సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి పోతంగల్ మండలంలో ఆశించిన స్పందన కనిపించలేదు. మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి ఒక్క వినతిపత్రం కూడా అందకపోవడం చర్చనీయాంశంగా మారింది. పోతంగల్ మండల పరిధిలో సుమారు 20 గ్రామాలు ఉండగా, ఆయా గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజావాణి మంచి అవకాశంగా ఉంది. అయినప్పటికీ కార్యక్రమానికి ఒక్క ఫిర్యాదు కూడా అందకపోవడంపై స్థానికంగా పలు అనుమానాలు, విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమర్పించిన అధికారిక నివేదిక ప్రకారం.. నవంబర్ 2న రైతు వేదికలో నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 14 మంది అధికారులు హాజరయ్యారు. అయితే ప్రజల నుంచి అందిన వినతుల సంఖ్య మాత్రం చీ×గా నమోదైంది.

ప్రజలకు సమాచారం అందించడంలో నిర్లక్ష్యమా : ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్న విషయాన్ని గ్రామస్థాయిలో ప్రజలకు విస్తృతంగా తెలియజేయడంలో సంబంధిత అధికారులు తగిన ప్రచారం కల్పించలేదా? అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ముందస్తుగా గ్రామాల్లో అవగాహన కల్పించి, ప్రజలకు ఆహ్వానం అందిస్తే సమస్యలతో బాధపడుతున్న వారు తమ వినతులను సమర్పించే అవకాశం ఉండేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

కలెక్టర్ దృష్టి సారించాలి : పోతంగల్ మండలంలోని 20 గ్రామాల ప్రజలకు ప్రజావాణి కార్యక్రమంపై సరైన అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రతి గ్రామంలో ముందస్తు సమాచారం అందించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ప్రజలు జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు. ప్రజావాణి కేవలం అధికారుల హాజరుతో ముగిసే కార్యక్రమంగా కాకుండా, ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే వేదికగా మారాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

గమనిక : అధికారిక నివేదికలో 14 మంది అధికారులు హాజరైనట్లు, వినతులు చీ×గా ఉన్నట్లు పేర్కొనబడింది. ప్రచార లోపంపై వచ్చిన విమర్శలను ప్రజల అభిప్రాయాలుగా మాత్రమే పేర్కొన్నాను; నిర్ధారిత అధికారిక ఆరోపణలుగా చూపలేదు.

అనుమతిలేని కృత్రిమ రంగులు వాడితే కఠిన చర్యలు

- **రెస్టారెంట్లలో ఆహార భద్రత శాఖ తనిఖీలు.. కామారెడ్డిలో అల్ సుభాన్ రెస్టారెంట్‌లో 15 కిలోల నిల్వ ఆహారం ధ్వంసం.**
- **అనుమతిలేని రంగుల వినియోగాన్ని సహించేది లేదు -- ఆహార భద్రత అధికారి విక్రమ్ హెచ్చరిక**



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్ 2/(జన సంఘర్షణ (కామారెడ్డి : ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే ఉపేక్షించేది లేదని ఆహార భద్రత అధికారి విక్రమ్ హెచ్చరించారు. రెస్టారెంట్లు, హోటళ్లలో ఆహార పదార్థాల తయారీలో నిబంధనలకు విరుద్ధంగా కృత్రిమ రంగులు వినియోగిస్తున్నారనే అంశంపై ఆహార భద్రత శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో..!!! భాగంగా కామారెడ్డిలోని అల్ సుభాన్ రెస్టారెంట్‌లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 15 కిలోల నిల్వ ఉన్న ఆహార పదార్థాలను గుర్తించి ధ్వంసం చేశారు. అలాగే, మరిన్ని పరీక్షల నిమిత్తం ఆహార నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆహార భద్రత అధికారి విక్రమ్ మాట్లాడుతూ...!!!. ఆహార పదార్థాల తయారీలో అనుమతించిన రంగులను మాత్రమే నిర్ణీత పరిమితుల్లో వినియోగించాలని సూచించారు. అనుమతిలేని కృత్రిమ రంగులు, నాణ్యత లేని పదార్థాలు ఉపయోగించడం ద్వారా ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తే సంబంధిత హోటళ్లు, రెస్టారెంట్ల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారాన్ని అందించడం ప్రతి హోటల్, రెస్టారెంట్ యాజమాన్యం బాధ్యత అని స్పష్టం చేశారు. ఆహార భద్రత నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

కమ్యూనిస్టు విప్లవోద్యమంలో ప్రాణాలర్పించిన యోధులందరికీ విప్లవాంజలి.

సిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కేచ్చల రంగారెడ్డి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,భద్రాచలం, నవంబర్ 02(జనసంఘర్షణ): భద్రాచలం పట్టణ కేంద్రంలో అశోక నగర్ కాలనీ లో సిపిఐఎంఎల్ మాస్ లైన్ కార్యాలయంలో విప్లవద్యంలో ప్రాణాలర్పించిన అమరవీరులకు జోహార్లు అర్పించినారు. అమరవీరుల ఫోటోలకు పూలు వేసి అనంతరం ఆయన మాట్లాడుతూ, అమరవీరుల ఆశయ సాధన కోసం కార్యకర్తలు ప్రజలు ముందుకు రావాలని ప్రజా పోరాటాల్లో నడవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఉద్యమాలు చేపట్టాలని పాలకుల తప్పుడు విధానాలను తిప్పి కొట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక నిరంకుశ నియంతృత్వ పాసిస్ట్ వ్యతిరేక ఓటు చోరీ విధానాలను తిప్పి కొట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశంలో ఎల్ నీనో ప్రభావంతో కరువు ఏర్పడుతుందని ఎదుర్కోవడానికి తగిన చర్యలు చేపట్టాలని నిపుణులు హెచ్చరిస్తున్న పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని ఆయన అన్నారు. పాలకులు ఇప్పుడు ఏవో చర్యలు చేస్తున్నట్టుగా హడావుడి చేస్తున్నారని, అధికారులకు ఆదేశాలు ఇస్తున్నారని, రాష్ట్రంలో దేశంలో నిధులు లేని ఆదేశాలతో ఉపయోగం ఉండదని నిధులు కేటాయించి కరువు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్యంగా ఎండిపోతున్న పంటలను కాపాడాలని ఎండిపోయిన పంటలకి నష్టపరిహారం రైతులకు ఇవ్వాలని ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రభుత్వం తోడ్పడాలని రైతుల అప్పులు రద్దు చేయాలని పండిన కొద్దిపాటి వంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనాలని నిత్యవసరకులు ధరలు పెరగకుండా నియంత్రించాలని, అక్రమ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.



కరువు వలన ఉపాధి కోల్పోయిన గ్రామీణ పేదలు, పట్టణ పేదలకు ఉపాధి కల్పించి రోజుకి 800 రూపాయల కూలీ లభించేలా ఉపాధి కల్పించాలని కరువు బాధ్యత పేదలకు నెలకు 50 కేజీల బియ్యం సరుకులు ఇచ్చి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాల్లో ,పట్టణాల్లో మంచినీటి సరఫరాకు విద్యుత్ సరఫరాకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల అమరవీరుల స్ఫూర్తితో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ సమావేశానికి అధ్యక్షత రామదాసు భాస్కర్ వహించారు, సిపిఐఎంఎల్ కేచ్చల కల్పన, పిడిఎస్ యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ లు పాల్గొని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. పి ఓ డబల్యూ డివిజన్ అధ్యక్షురాలు మునిగేలా మహేశ్వరి, కృష్ణవేణి, రమా, శాంతక్క, పిరిదోజ్, హాజర , రాజు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న చిన్న సక్కర్గ సర్పంచ్ దిగంబర్‌కు పరామర్శ

సర్పంచ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి - దళిత విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం. సంజీవ్ మాదిగ డిమాండ్



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/నవంబర్ 2/(జల సంఘర్షణ) : మద్నూర్ మండలంలోని చిన్న సక్కర్గ గ్రామ సర్పంచ్ దిగంబర్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో ఐ=ా పార్టీ దళిత విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం. సంజీవ్ మాదిగ, బండివార్ హన్మాండ్లు ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా దిగంబర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం....!!! ప్రస్తుత ఎమ్మెల్యే కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికలు పంపిణీ చేసి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడటంతో దిగంబర్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. అప్పటి నుంచి చికిత్స పొందుతున్న ఆయన వైద్య ఖర్చుల కోసం ఇప్పటివరకు సుమారు రూ.30 లక్షలు ఖర్చు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చికిత్స ఖర్చుల నిమిత్తం..!!!! సొంత భూమి, ఇల్లు అమ్ముకోవడంతో పాటు అప్పులు చేయాల్సి వచ్చిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ ఎన్నికల సమయంలో చేసిన అప్పులు సుమారు రూ.20 లక్షలు కాగా, వైద్య ఖర్చుల కోసం మరో రూ.30 లక్షలు అప్పు చేయడంతో మొత్తం రూ.50 లక్షల ఆర్థిక భారం కుటుంబంపై పడిందని వాపోయారు. ఈ సందర్భంగా ఎం. సంజీవ్ మాదిగ మాట్లాడుతూ....!!!! ప్రజాసేవలో నిరంతరం నిమగ్నమై ఉండే సర్పంచులకు కూడా తగిన ఆరోగ్య భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులకు కల్పిస్తున్న తరహాలో సర్పంచులకు సైతం ఆరోగ్య భద్రత కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే..!! ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, ప్రత్యేక కేసుగా పరిగణించి మానవతా దృక్పథంతో సర్పంచ్ దిగంబర్ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచుల!!! హక్కులు, సంక్షేమం, ఆరోగ్య భద్రత కోసం ఐ=ా పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సర్పంచ్ దిగంబర్ కుటుంబాన్ని ఆదుకోవాలని ఎం. సంజీవ్ మాదిగ డిమాండ్ చేశారు.

వాలీబాల్ టోర్నమెంట్‌కు మోరెల్ శ్రీనివాస్‌కు ఆహ్వానం.. రూ.25,వేల విరాళం

ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరిన మాజీ కౌన్సిలర్ జుబేర్ బాయ్, టోర్నమెంట్ నిర్వహణకు ఆర్థిక సహాయం అందించిన ప్రముఖ వ్యాపారవేత్త



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో / (జన సంఘర్షణ): బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వాలీబాల్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా..!!! హాజరుకావాలని బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, దేశాయిపేట నివాసి మోరెల్ శ్రీనివాస్‌ను మాజీ కౌన్సిలర్ జుబేర్ బాయ్, టోర్నమెంట్ నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా క్రీడల ప్రోత్సాహానికి తన వంతు సహకారంగా మోరెల్ శ్రీనివాస్ రూ.25,000 విరాళం అందజేశారు. యువతలో క్రీడాస్ఫూర్తిని..!!! పెంపొందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలనే లక్ష్యంతో ఈ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడల అభివృద్ధికి యువ నాయకులు, వ్యాపారవేత్తలు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. షేక్ షఫీ, సమ్ము మరియు షఫీ టీమ్ సభ్యుల ఆధ్వర్యంలో..!!!! నవంబర్ 3, 4, 5 తేదీల్లో నిర్వహించనున్న ఈ టోర్నమెంట్‌లో పోతంగల్, కోటగిరి, రుద్రూర్, బీర్కూర్ మండలాలకు చెందిన క్రీడాకారులు పాల్గొననున్నారు.

బహుమతుల వివరాలు: మొదటి బహుమతి: రూ.14,999/-!!! రెండో బహుమతి: రూ.7,999/-!!! ఎంట్రీ ఫీజు: రూ.300/-!!! పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డు సమర్పించి పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

ఈ టోర్నమెంట్‌కు మదురై తాటి బెల్లం, హకీం సాబ్ స్పాన్సర్లుగా వ్యవహరిస్తున్నారు. క్రీడల పట్ల ఆసక్తి కలిగిన యువతను ప్రోత్సహిస్తూ !!!లిరూ.25,వేల విరాళం అందించిన మోరెల్ శ్రీనివాస్‌కు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.





అనుమతులు లేని తరగతుల నిర్వహణ.. అధిక ఫీజుల వసూళ్లపై ఫిర్యాదు!



- **బాన్సువాడ శ్రీ చైతన్య ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో వినతి**
- **ఆర్డీఓ అడ్లా రవీందర్ రెడ్డి, ఎంపీడీవో ఆనంద్‌కు వినతిపత్రం అందజేసిన కాక్రోచ్ జనతా పార్టీ సభ్యుడు మూడు వినోద్**

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/నవంబర్ 2:/(జన సంఘర్షణ) కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని శ్రీ చైతన్య ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వ అనుమతులు లేని తరగతులను సైతం నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ ఫిర్యాదు అందింది. ఈ మేరకు కాక్రోచ్ జనతా పార్టీ సభ్యుడు..!!! మూడు వినోద్ సోమవారం బాన్సువాడ పట్టణంలోని ఆర్డీఓ, ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా..!!; ఆర్డీఓ అడ్లా రవీందర్ రెడ్డి, ఎంపీడీవో ఆనంద్‌కు పాఠశాలలో జరుగుతున్నట్లు ఆరోపిస్తున్న అధిక ఫీజుల వసూళ్లు, అనుమతులు లేని తరగతుల నిర్వహణ అంశాలను వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఫీజుల భారం పడకుండా చూడాలని, పాఠశాల అనుమతులు, తరగతుల నిర్వహణపై సంబంధిత విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ!!!! నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని, విద్యార్థుల విద్యా హక్కులు, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదుపై అధికారులు స్పందించి పాఠశాల నిర్వహణ,!!! ఫీజుల వసూళ్లపై విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co